

2లో

నేహా ఈవెంట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 08 మంగళవారం సంపుటి : 29 సంచిక : 80

# రైతులు రైతు కూలీల సమైక్యత తోనే అభివృద్ధి



- కమ్యూనిస్టు ఉద్యమాల వల్లనే విజయవాడ ప్రాంతంలో పరిశ్రమలు రాలేదు
- ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి వ్యక్తి కి చేరాలి
- సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాం ప్రసాద్

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని ఉపాధ్యాయ ఆకాంక్ష అని సామాజిక సమర సత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. రైతులు, రైతు కూలీల మధ్య సోదరభావం ,సమై క్యత ఉంటేనే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం పట్టణం లోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో బైరపునేని సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన రైతులు, రైతు కూలీల సమైక్యత ఆవశ్యకత అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రైతులు, తాము భూమి యజమానులమనే అహం ఉన్నప్పుడు రైతు కూలీలు సక్రమంగా పనిచేసేందుకు అవకాశం ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు.విజయవాడ ప్రాంతం లో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడానికి కారణం కమ్యూనిస్టు ఉద్యమాలే కారణం అని పేర్కొన్నారు. పారి శ్రామిక ప్రగతికి కమ్యూనిస్టు ఉద్యమాలు అవరోధం అయ్యాయని విశ్లేషించారు. మార్క్స్ విధానాలు మన దేశంలో అమలు చేసి, రైతు లకు, రైతు కూలీలకు మధ్య కమ్యూనిస్టులు దూరం 2లో

## ఎన్ టి ఆర్ వైద్యసేవని నిర్వీర్యం చేస్తున్న

# కూటమి ప్రభుత్వం



- నెట్ వర్క్ ఆసుపత్రులకు బకాయిల చెల్లింపులలో ప్రభుత్వ నిర్లక్ష్యం
- వైద్యసేవలు నిలుపుదల చేసిన నెట్ వర్క్ ఆసుపత్రులు
- ఉచిత వైద్యసేవలు అందక ఇబ్బందులు పడుతున్న పేద రోగులు
- మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపి

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్7): పేదోడికి పెద్దరోగం వస్తే రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందించాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్య శ్రీ పథకాన్ని డా ఎన్ టి ఆర్ వైద్యసేవ పథకంగా పేరు మార్చారే కానీ పథక అభివృద్ధికి కృషి చేయడం లేదన్నారు.ఎన్ టి ఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) సేవలు అందించే నెట్ వర్క్ ఆసుపత్రులకు బకాయిల చెల్లింపులపై చంద్రబాబు సర్కారు మొండివైఖరి ప్రద ర్శిస్తూరూ 3600 కోట్ల బకాయిలను చెల్లించడం లేదన్నారు.దీంతో మరోసారి నెట్ వర్క్ ఆసుపత్రులు చికిత్సలు, శస్త్ర చికిత్సలు అందించలేమని చెప్పి ఈ నెల 7వ తేదీ సోమవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలుపుదల చేయడంతో ఉచిత వైద్యం కోసం వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల కావడంతో పేద,మధ్యతరగతి ప్రజల ఆరో గ్య పరిస్థితి ఎంటనేది ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నెట్ వర్క్ ఆసుపత్రులకు తక్షణమే బకాయిలను చెల్లించి ఆసుపత్రుల యాజమాన్యాల నుంచి సమ్మెను విరమింపచేసి,యథావిధిగా వైద్య సేవలు కొనసాగేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని, పేదలకు ఇబ్బందులు లేకుండా చూడాలని నాగార్జున రెడ్డి కోరారు.గత జగన్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేశారని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయడం జరిగిందన్నారు. గిద్దలూరు, కంభం ఏరియా ఆసుపత్రులను అద్భుతంగా తీర్చిదిద్దా మన్నారు. 2లో

## కుటుంబ కలహాలతో

# యువకుడి ఆత్మహత్య

అగ్ని న్యూస్,
మార్కాపురం (ఏప్రిల్ 7):

పట్టణం లోని సాయి బాలాజీ థియేటర్ రోడ్డులో సోమవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక సమస్యలు, కుటుంబ కల హాల కారణంగా 24 ఏళ్ల యువ కుడు ఫణీంద్ర ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఫణీంద్ర, కామిశెట్టి నాగరాజు కుమారుడు. గతంలో బెట్టింగ్ మరియు జూదానికి అలవాటుపడి సుమారు 15 లక్షల రూపాయల అప్పులో కూరుకుపోయాడు. ఆ అప్పును అతని తల్లిదండ్రులే తీర్చారు. అయినప్పటికీ, అతను మరోసారి లక్ష రూపాయలు కావాలని తల్లిదండ్రులను కోరాడు. ఈ అంశంపై కుటుంబ సభ్యులతో 2లో



## నేహా ఈవెంట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 7):పట్టణం లోని నాయుడు బజార్ నందు నేహా ఈవెంట్స్ కార్యాలయం నూతన ప్రారంభోత్సవ మహోత్సవానికి గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. అలాగే టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యాలయం ప్రారంభం అనంతరం అన్నా రాంబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతం లో ఈవెంట్స్ నిర్వహణలో గుర్తింపు పొందాలని, మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని అభిలషించారు.

## ఎన్ టి ఆర్ వైద్యసేవని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

పూర్తి స్థాయిలో వైద్యాధికారులు, సిబ్బంది నియామకాలు ఉండేలా చేయడం జరిగిందన్నారు.జగన్ మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం పాటుపడే వారే నాయకుల నైతికత అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే పథకాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టినఆరోగ్యశ్రీ పథకాన్ని గత జగన్ ప్రభుత్వం మరింత బలోపేతం చేసిందన్నారు. 1059 జబ్బులకు చికిత్సలు,శస్త్ర చికిత్సలు ఉండగా జగన్ పాలన లో 3257 కు పెంచారన్నారు. గత పాలనలో ఆరోగ్యశ్రీ కార్డు పరిమితి రూ 2 లక్షలు ఉండేదని ,జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 25 లక్షలకు పరిమితిని పెంచారు. వార్షికాదాయ పరిమితిని రూ 5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. చికిత్సలు,శస్త్ర చికిత్సల అనంతరం రోగి విశ్రాంతి తీసుకునే సమయంలో భత్యం క్రింద వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 1519 రకాల జబ్బులకు రోజుకు రూ 225 ను అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని, ఆ ఆరోగ్య ఆసరాకు కూటమి ప్రభుత్వం మంగళం పడిందని నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులు రైతు కూలీల సమైక్యత తోనే అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

పెంచారని అన్నారు.సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్శేషు కుమార్ మాట్లాడుతూ రైతులురైతు కూలీలు అన్నదమ్ముల అనుబంధం కలిగి వుండాలని, అప్పుడే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ పరిబాబు ఇలాంటి సదస్సు లు నేటి సమాజంలో చాలా అవసరం అని అన్నారు. కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ హక్కుల రాష్ట్ర అద్యక్షుడు గరికముక్కల సుబ్బయ్య, క్విస్ కాలేజీ చైర్మన్ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

మొదటి పేజి తరువాయి

వాగ్వివాదం చోటు చేసుకోవడంతో క్షణికావేశానికి లోనైన ఫణీంద్ర ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో ఆ పరిసర ప్రాంత ప్రజల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# సమిష్టి సహకారంతోనే మండల అభివృద్ధి సాధ్యం






అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 7): మండలాన్ని అభివృద్ధి చేసే విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సమిష్టిగా ఉండి సహకరించాలని ఎంపీపీ బండి లక్ష్మీదేవి కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో ఎంపీపీ బండి లక్ష్మీదేవి అధ్యక్షతన డిఎల్పిఓ భాగ్యవతి, ఎంపీడీవో శ్రీనివాసులు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్ మాట్లాడుతూ విద్యాశాఖ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సేవలను విద్యాశాఖలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు తెలియజేస్తూ ప్రస్తుతం రేషన్ కార్డులో చేర్పులకు మార్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించలేదని ఇచ్చినవెంటనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ప్రస్తుతం కందిపప్పు సరఫరా అందించడం లేదని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ నాగేంద్రరెడ్డి ఆ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరిస్తుండగా గజ్జలకొండ ఎంపీటీసీ సభ్యులు ఎం శ్రీనివాసరెడ్డి, రమేష్ లు ఆయా గ్రామాలలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను తెలియజేశారు. గజ్జలకొండ ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాల మధ్య విద్యుత్తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని గతంలో కొన్ని నెలల క్రితం అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ సమస్యకు పరిష్కారం చూపించలేదన్నారు. ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను పరిష్కారం చేయకపోవడంతో మోటార్లు కాలి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ వేసవికాలం వచ్చిందని గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి నీటి సదుపాయం కల్పిస్తామని తెలిపారు.జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్,త్రాగునీటి సమస్యలను సమస్యలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గజ్జలకొండ పిహెచ్సి వైద్యులు కిషోర్,ఉద్యాన శాఖాధికారి రమేష్,వెలుగు ఏపీయం పిచ్చయ్య,ఐసిడిఎస్ వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు,సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎమర్జెన్సీ ని వ్యతిరేకించిన నాయకున్ని సత్కరించిన బీజేపీ నాయకులు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్7):భారతీయ జనతా పార్టీ మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఆధ్వర్యంలో 1975 ఎమర్జెన్సీ సమయంలో ఎం ఐ ఎస్ ఏ కేసు కింద అరెస్ట్ అయిన మార్కాపురం చెందిన తిన్న వెల్లి నరసింహారావుని వారి ఇంటి వద్ద బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఒంటెద్దు పోకడల కారణంగా ఎమర్జెన్సీ విధించిన సమయంలో ఎందరో జన సంఘం కార్యకర్తలు జాతీయవాద కార్యకర్తలను చిత్ర హింసలుపెట్టి జైల్లో పెట్టిన కార్యకర్తలలో ఒకరైన టీ నరసింహారావు త్యాగాలు మరచిపోలేనివని మీ అడుగుజాడలలో నడుస్తామని మీ ఆశయాల కోసం పని చేస్తూ ఉంటామని నరసింహారావుకి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదార్తి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ,జి సతీష్,శివప్రసాద్, వెంకటేష్, కాసిం,నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు దేశబోయిన శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబీవీ ల ద్వారా విద్య బాలికా విద్యకు పట్టం కట్టే మరో అడుగు



– ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్7): విద్యార్థినులకు ఉన్నతమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) విద్య రాష్ట్రం లోని బాలికా విద్యకు పట్టం కట్టే మరో అడుగని, మన బాలికలు విద్యా పురోగతిలో ముందుండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం కేజీబీవి లలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనదనీ,ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాల బాలికలకు ఉచితంగా విద్య, వసతి, భోజనం అవకాశాలు ఈ విద్యాలయాల్లో కల్పించ బడతాయని తెలియ జేశారు. 2025–26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్ కు, 7,8.9,10, 12 తరగతులలో మిగిలిన సీట్లకు ఈ నెల 11 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు అని, అర్హులైన వారు,ఆసక్తి వున్నవారు ఏపీ కేజీబీవీ ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఐ ఎన్ అనే వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు. గిద్దలూరు నియోజవర్గం లో అర్ధవీడు, బెస్తవారిపేట, రాచర్ల మరియు కొమరోలు (రాజుపాలెం) లలో కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, మన నియోజక వర్గం లో ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు,యువతులు వారి చిన్నారుల దరఖాస్తులు వెంటనే సమర్పించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

## బాలికల విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులకు సత్కారం




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్7): జిల్లాలో ఉన్న అన్నీ ఉన్నత పాఠశాలలలో కంటే ఈ విద్యా సంవత్సరం (2024–2025) ప్రత్యేకించి మార్కాపురం బాలికల ఉన్నత పాఠశాలలో 283 మంది విద్యార్థినులను పదవ తరగతి పరీక్షలలో ఎన్రోల్ చేయించి,పరీక్షకు హాజరు అగుటలో కృషి చేసిన బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందిని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం శాఖ తరపున ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి, సెక్రటరీ గుంటక చెన్నారెడ్డి, దర్శి మానవతా శాఖ ప్రతినిధి కప్పురపు శ్రీనివాసరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ మెంబర్ ఎన్ వి రమణ, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యామిత్ర కిట్ మండల స్టాక్ పాయింట్ ను రాష్ట్ర పరిశీలకులు ఆకస్మిక తనిఖీ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్7): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా 2025 –26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందజేసే విద్యామిత్ర కిట్ లను స్టాక్ చేసేందుకు గాను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరు గదులను కేటాయించి విద్యామిత్ర కిట్ మండల స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాక్ పాయింట్ ను సోమవారం మండల స్టాక్ ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారిని కే శర్వాణి ఆధ్వర్యంలో ఉదయం రాష్ట్ర పరిశీలకులు, సమగ్ర శిక్ష సీఎమ్ఓ పుల్లట రమేష్ కుమార్ ఈ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ ను అందించ నున్నారు.విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో అన్ని మండల స్టాక్ పాయింట్ల ను రాష్ట్ర పరిశీలకులు తనిఖీ చేసి నివేదికను సమర్పించ నున్నారు.విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలు.. నోట్ బుక్స్.. యూనిఫామ్.. షూ బ్యాగ్ తదితర విద్యామిత్ర కిట్స్ నాణ్యత విషయంలో.. అలాగే పంపిణీ ఏర్పాట్లు.. స్టాక్ పాయింట్స్ విషయంలో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ కనపరచడం తెలిసిందే... సీసీ కెమెరాలు ఉండటం స్టాక్ పాయింట్ కు అదనపు వనరుగా వారు పేర్కొన్నారు.ఈ పరిశీలన బృందంలో స్టాక్ మండల స్టాక్ యూనిట్ బాధ్యులు మండల విద్యాశాఖ అధికారిని కే శర్వాణి, సమగ్ర శిక్ష సీ యం ఓ..పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి,సి.ఆర్పీ సతీష్, ఉపాధ్యాయులు ఓ.వీ.వీరారెడ్డి, జి.యల్ రమేష్.. నరసింహ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఇంటి పన్ను తగ్గింపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**- కమిషనర్ ఐ శ్రీనివాసులు**

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్7): నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రెండు ప్రత్యేక కౌంటర్ల నందు ఐదు శాతం ఇంటి పన్ను తగ్గింపుతో సోమవారం పన్ను చెల్లించుటకు పట్టణ పన్ను చెల్లింపు దారులు బారులు తీరారు. నగర పంచాయతీ వారు వారికి ఎప్పటికప్పుడు మంచినీటి ఏర్పాటు,ఎవరు నిలబడకుండా కుర్చీలు, ఎండ పడకుండా షామియానాలు వంటి ఏర్పాటు చేశారు. పన్ను కట్టుటకు పట్టణ ప్రజలు సుముఖంగా ఉన్నందుకు వారికి కమీషనర్ ఐ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇంటి పన్ను పై 5 శాతం తగ్గింపు అవకాశం ఈనెల చివరి వరకు మాత్రమే ఉంటుందని పట్టణ ప్రజలు ఈ సువర్ణవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఐ శ్రీనివాసులు వారు ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులు లేకుండా నగర పంచాయతీ వారు ఏర్పాటు చేసిన వసతులపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటిన మాజీ ఎమ్మెల్యే అన్నా




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్7): మండలంలోని చింతగుంట్ల దగ్గర జాతీయ రహదారిపై సోమవారం రెండు బైకులు ఢీ కొనడంతో ఇద్దరికీ త్రివ గాయాలు అయ్యాయి. అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో,ఆ సమయంలో ఆ మార్గంలో వస్తున వైసీపీ ఇంచార్జి మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు,క్షతగాత్రులను తమ వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.ఈ సంఘటన పై ప్రజలు, రాంబాబు మానవత్వాన్ని వేనోళ్ళ కొనియాడారు.

## రాచర్ల మండల యాదవ సంఘ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



అగ్నిన్యూస్, గిద్దలూరు (ఏప్రిల్7): మండలంలో యాదవ సంఘం అభివృద్ధి కొరకు మార్చి 14 న ఎన్నుకోబడిన కార్యవర్గ కమిటీ సభ్యులందరితో సోమవారం యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ ప్రమాణస్వీకారం చేయించారు. మండల అధ్యక్షులుగా డి నరసింహులు యాదవ్, ఉపాధ్యక్షులుగా వేల్పుల కోటేశ్వరరావు యాదవ్, ఇంకా గోపాల యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మేకల నరసింహులు యాదవ్, గౌరవాధ్యక్షులుగా వేల్పుల సాయన్న యాదవ్, గోమసాని భాష యాదవ్, లోమడా శ్రీనివాస్ యాదవ్, పుల్లయ్య యాదవ్,కార్యదర్శులుగా రామరాజు యాదవ్,తిరుపాల్ యాదవ్, గోవిందరాజు యాదవ్, కోశాధికారిగా పాండురంగ యాదవ్ తదితరులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య యాదవ్ పాల్గొని సంఘ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసిన కార్యక్రమాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు యాదవ్ వాట్సాప్ గ్రూప్ లో యాదవ సభ్యుల చేరిక గురించి సంఘ ఐక్యత గురించి మాట్లాడారు. వీరితో పాటుగా జిల్లా యూత్ ప్రెసిడెంట్ పి మాధవ యాదవ్, గిద్దలూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు పి గంగయ్య యాదవ్,కార్యదర్శి ఉమామహేశ్వరరావు యాదవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని సంఘ సభ్యులకు అందరికీ మనవి చేస్తూ అవసరమైనప్పుడు నేను కూడా మీతో పాటుగా పాల్గొని మన సంఘ అభివృద్ధి పాటుపడుతూ యాదవ సోదరుల సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి చెందాలని కోరారు.

## రి సర్వే గ్రామసభ పై అవగాహన కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్7): మండల పరిధిలోని నరసింహపురం నందు జరగబోయే రి సర్వే గ్రామ సభ పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో చిరంజీవి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాద్ పాల్గొని మాట్లాడారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఆరోగ్యం తోనే ఆయుష్షు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్7):యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల పిల్లలకు సోమవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం శుభ సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి అవసర ముఖనకు ఉపయగించు వాటర్ క్యాన్, పండ్లు బ్రేడ్లు పంపిణీ చేయటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆరోగ్యంతోనే ఆనందం సంతోషం కలుగుతుందనీ, మనిషికి ఆరోగ్యం ను మించిన ఆస్తి మరేమీ లేదన్నారు. ప్రతి ఒక్కరు  ఆరోగ్యం, పరిశుభ్రత పై శ్రద్ధ చూపి వేసవి కాలం అధిక శాతం మంచినీరు,రాగి జావా, నిమ్మ రసం,కొబ్బరి నీరు, చల్లని మజ్జిగ, పుచ్చకాయలు, అధి కశాతం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి,యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ  సభ్యులు సిద్దయ్య, రత్న%శీ%, భార్గవ్, నాగరాజు, శ్రీనివాసులు, సమీర్, కాశయ్య, నాయబ్, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.



# రాజంపల్లెలో వృద్ధురాలి భూమి ఆక్రమణ

## - న్యాయం చేయకుంటే మరణమే శరణం అంటున్న వృద్ధురాలు

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్7):మండలంలో ఇటీవల కాలంలో భూ దోపిడిదారులు  రెచ్చిపోతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు చేతులు తడుపుకొని మాకు సంబంధం లేదు అంటే మాకు  సంబంధం లేదు అంటూ తప్పించుకుంటున్నారు. పెద్దారవీడు మండలం రాజంపల్లి గ్రామస్తులు కంచర్ల అంకాలమ్మ భర్త కంచర్ల గాలయ్య కి  రాజంపల్లి గ్రామం, సర్వేనెంబర్ 464/3 లో 80 సెంట్లు ఆన్లైన్ చెయించుకొని జీవనం గడుపుతున్నారు. అయితే ఆమె పొలం పక్కన కొంత ప్రభుత్వ భూమి 40. సెంట్లు కలదు.ఆ భూమిని కూడా మా ముత్తాతలు తరం నుండి మేము సాగు చేస్తు జీవనం గడపు తున్నాననీ, ఇటివల కాలంలో నా భూమిలో నేనుసాగులో ఉన్నప్పుడికి గ్రామంలోని భూ కబ్జాదారుడు యేర్పనాగిరెడ్డి నా పొలాన్ని వారి బందువు వి ఆర్ ఓ గా పని చేసిన వెంకట రెడ్డి ద్వార ఆన్లైన్ చేయించుకున్నారు.నేను పలుమార్లు మండల అధికారులకు,వీఆర్వో కి ఫిర్యాదు చేసిన వారు పట్టించుకున్న దాఖలు లేవు.పొలానికి సంభదించి ఇప్పుటికయిన మండలాధికారులు కళ్ళు తెరిచి గ్రామం లో వీచారణ చేసి నాకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను. నాకు న్యాయం జరగకపోతే మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట మందు డబ్బా తీసుకొని చావే శరణ్యం అంటూ ఆమె విలపించింది.



## ఎమ్మెల్యే ముత్తుములను సన్మానించిన కంభం ఏ ఏం సి చైర్మన్ గా ఎన్నికైన పూనూరు భూపాల్ రెడ్డి




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్7): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని,కంభం ఏ ఏం సి చైర్మన్ గా ఎన్నికైన పూనూరు భూపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,తనను గుర్తించి ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కు, తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## పూర్ణాహుతి తో ముగిసిన వసంత నవరాత్రులు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం (ఏప్రిల్ 7):
శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఉగాది నుండి ప్రారంభమైన వసంత నవరాత్రులు సోమవారం పూర్ణాహుతి కార్యక్రమంతో వైభవంగా ముగిశాయి. త్రిపురాంతకం లోని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో వసంత నవరాత్రి కార్యక్రమాలు ఉగాది నుండి శ్రీరామనవమి వరకు నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తజనులు ఆలయాల దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతిరోజు ఉభయ దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజున అమ్మవారి ఉత్సవమూర్తిని వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించారు. వేద పండితులు రాగంపల్లి శాస్త్రి ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. ఉత్సవాలను ఆలయాల ఈఓ రజిని కుమారి, ట్రస్టు బోర్డు చైర్మన్ ఐ.వి సుబ్బారావు పర్యవేక్షించారు.భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు జరిగాయి.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)